# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల జిల్లా వార్తలు

5★★

మంగళవారం 7 జనవరి 2025


## పోషకాహారంతోనే చిన్నారులకు రక్ష

**జిల్లా సంక్షేమ అధికారి భోనగిరి నరేష్**




జగిత్యాల అర్బన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): పోషకాహారమే చిన్నారులకు రక్ష అని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి భోనగిరి నరేష్ అన్నారు. జిల్లాలోని శిశు సంక్షేమం, వృద్ధులు, వికలాంగులు, మహిళల సంక్షేమంపై ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలతో పాఠకులతో పలు విషయాలను పంచుకున్నారు.

**ఆంధ్రజ్యోతి :** చిన్నారుల పోషణ లోపంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. ?

**సంక్షేమాధికారి :** చిన్నారుల పోషకాహార లోపంపై ఆరోగ్య శాఖతో కలిసి చర్యలు చేపడుతున్నాం. తీవ్ర పోషణ లోపం, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి వైద్యుల సలహా మేరకు వారికి పోషకాహారం అందిస్తున్నాము.

**ఆంధ్రజ్యోతి :** అంగన్‌వాడీలలో పెరిగిన ధరలకు అనుగుణంగా ఆహారం సరఫరా చేయగలుగుతున్నారా ?

**సంక్షేమాధికారి :** ప్రభుత్వ వసతి గృహాలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు చాలా తేడా ఉంటుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా చేసే కోడిగుడ్లకు మారిన ధర ప్రకారం ధర చెల్లిస్తాం. కోడిగుడ్ల సరఫరాకు రాష్ట్రవ్యాప్తంగా టెండర్ నిర్వహిస్తాం. అలాగే పాలు ప్రభుత్వం సరఫరా చేస్తుంది. నూనె, పప్పులు మార్కెట్ ధరలకు అనుకూలంగా ప్రభుత్వం ద్వారానే చెల్లింపులు జరుగు తాయి. కాబట్టి ధరల మార్పు ప్రభావం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారు లకు అందించే ఆహారంపై ఉండదు.

**ఆంధ్రజ్యోతి :** అంగన్‌వాడీల ఖాళీల భర్తీ ఎప్పుడు చేపడుతారు ?

**సంక్షేమాధికారి :** నిబంధనల ప్రకారం ముందుగా అర్హులైన వారికి పదో న్నతులు కల్పిస్తాం. జనాభాకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలను పెం చాల్సిన అవసరం ఉంది. దానిని పరిగణలోకి తీసుకోవడంతో పాటు యూ నిఫాం రెగ్యులైజేషన్ చేపట్టి రెండు నెలల్లోపు ఖాళీలు భర్తీ చేస్తాం.

**ఆంధ్రజ్యోతి :** తల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?


**సంక్షేమాధికారి :** వృద్ధుల సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం. తల్లిదండ్రులను చూసుకోని పిల్లలపై నేరుగా ఆర్డీవో దగ్గరికి వచ్చి అనేక మంది తమ బాధలు చెప్పుకుంటున్నారు. ప్రతి ఆదివారం ఆర్డీవో తల్లిదండ్రు లను పోషించని పిల్లలను పిలిచి వారికి వృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు అందులోని శిక్షలను వివరిస్తున్నారు. అంతేగా కుండా వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే వారి ఆస్తులను తిరిగి వారు స్వాధీనం చేసుకునే అధికారం వృద్ధులకు ఉంది.

## ఈ నెల 11న అలిశెట్టి పురస్కారాలు

జగిత్యాల అర్బన్, జనవరి 6 (ఆంధ్ర జ్యోతి) అక్షర సూరీడు అలిశెట్టి ప్ర భాకర్ జయంతి, వర్ధంతిని పురస్కరించు కుని ఈ నెల 11వ తేదీన కవులకు, కళాకారు లకు అలిశెట్టి పురస్కారాలు అందజేస్తున్న ట్టు కళాశ్రీ అధినేత గుండేటి రాజు తెలి పారు. ఈ నెల 11వ తేదీన పట్టణంలోని శివసాయి రెసిడెన్సీలో జరగనున్న ఈ కా ర్యక్రమానికి ప్రముఖ సినీ నటులు బలగం వేం సత్తన్న రానున్నట్టు ప్రోగ్రాం కన్వీ నర్ ఏవీఎస్ రాజు తెలిపారు. పురస్కార గ్రహీ తలు ప్రముఖ కవి రచయిత కల్వకుంట రామకృష్ణ, డాక్టర్ పొన్నం రవిచంద్ర,టి. మురళి మధు, డాక్టర్ రాధ కుసుమ, డాక్ట ర్ వాణి, మాదారపు వాణిశ్రీలకు పురస్కా రాలు అందజేయను న్నట్లు తెలిపారు.

### ముక్కోటి ఏకాదశి ఆహ్వానం

ధర్మపురి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ధర్మ పురి దేవాలయంలో ఈనెల 10 న శుక్రవా రం రోజున నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు హాజరుకవాలని ఎమ్మెల్సీ జీవ న్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను ధర్మ పురి ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆ హ్వానించారు. వారిద్దరిని వేర్వేరుగా ఆయ న కలిసి ఆహ్వానపత్రికలు అందించారు. అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందించారు.




# భరోసాకు కసరత్తు

- ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు.. ఈనెల 26వ తేదీ నుంచి అమలు
- కొత్త గైడ్‌లైన్స్...దరఖాస్తులపై చర్చ
- 2023-24 యాసంగిలో 2,39,818 మంది రైతులు
- ఈ సారి సంఖ్య పెరుగుతుందా..?
- భూమిలేని రైతు కుటుంబాలకు ప్రయోజనం
- జిల్లాలో ప్రక్రియ ప్రారంభించిన అధికారులు

జగిత్యాల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ఈ పథకాన్ని అమలు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. కొత్త రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి రెండు రోజుల క్రితం ప్రక టించారు. సాగుకు యోగ్య మైన భూములు కలిగిన, అర్హులైన రైతులకు పథకం వర్తింప జేసే ఆలోచనలో ఉంది. అర్హుల నిర్ధారణకు శాటిలైట్ సర్వేను ప్రామాణికంగా తీసుకోవాలని తొలుత భావించింది. ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు రావడంతో మండలానికో గ్రామం చొప్పున పంటల నమోదు (క్రాప్ బుకింగ్)కు శ్రీకారం చుట్టింది. యాప్‌లో నమోదు చేసే.ఆయా వివరాలను శాటిలైట్ సర్వేతో సరిపో ల్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని ప్రకారం ఎంపిక చేసిన గ్రామాల్లో వ్యవసాయ విస్తరణాధికారులు పం టల నమోదు ప్రక్రియనుపూర్తి చేయాల్సి ఉంటుంది.

### భరోసా కోసం క్రాప్ బుకింగ్ సర్వే ఇలా..

జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో భూ సర్వే నంబరు, దాని పరిధిలోని మొత్తం విస్తీర్ణం, ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఏఏ పంటలు సాగు చేశారు..అనే వివరాల ను ఏఈవోలు నమోదు చేస్తారు. సర్వేకు సం బంధించిన యాప్ అందుబాటులోకి వచ్చిన అనంతరం క్షేత్ర స్థాయిలో పంటల వివరాలు విధి విధానాల ప్రకారం న మోదు చేసేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్నారు. జిల్లా లో మూడు రోజుల పాటు పైలెట్ గ్రామాల్లో సర్వే జరిగే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ అధికార వర్గాలు అంటున్నాయి. జిల్లాలో మండలానికో గ్రామం చొప్పున సాగు భూముల పూర్తి వివ రాలను నమోదు మిగతా 8వ పేజీలో

## ఓటరు తుది జాబితా విడుదల

- జిల్లా మొత్తం ఓటర్లు 7,20,566
- పురుషులు 3,45,819 ● మహిళలు 3,74,712
- ఇతరులు 35 మంది

జగిత్యాల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 7,20,566 మంది ఓటర్లు నమోదు చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. సోమవారం జిల్లా ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. జిల్లాలో పురుషులు 3,45,819 మంది, మహిళలు 3,74,712 మంది, ఇతరులు 35 మంది ఉన్నట్లు ప్రక టించారు. జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య 28,893 ఎక్కువగా ఉంది. కాగా కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గంలో 2,48,270 మంది మొత్తం ఓటర్లుండగా పురుషులు 1,17,762 మంది, మ హిళలు 1,30,504 మంది, ఇతరులు నలుగురు ఉన్నారు. జగిత్యాల అసెంబ్లీ నియో జకవర్గంలో 2,39,114 మంది మొత్తం ఓటర్లుండగా పురుషులు 1,14,499 మంది, మహిళలు 1,24,593 మంది, ఇతరులు 22 మంది ఉన్నారు. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో 2,33,182 మంది మొత్తం ఓటర్లుండగా పురుషులు 1,13,558 మం ది, మహిళలు 1,19,615 మంది, ఇతరులు 9 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 237 నమోదైనట్లు ప్రకటిం చారు. సంబంధిత తుది ఓటర్ల జాబితా ప్రతులను రిజిష్టర్ నేషనల్, స్టేట్ పొలిటికల్ పార్టీ ప్రతినిధు లకు జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల ఓటరు జాబితాను అధికారులు అందజేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

● ఎస్పీ అశోక్ కుమార్



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల క్రైం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) :ప్రజా సమస్యలను పరిష్క రించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన అర్జిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశిం చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖ మరింత చే రువ చేసే దిశగా పోలీస్ అధికారులు పనిచేయాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించాలన్నారు.

## ఆలయ అభివృద్ధిలో అలసత్వం వహిస్తే సహించేది లేదు

● ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



కోటిలింగాలలో పర్యటిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను హెచ్చరించారు. సోమవారం కోటిలింగాలలో దేవాదాయ, ఇరిగేషన్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధి, ఇతర అంశాల పై అధికారు లను వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఆలయ అభివృ ద్ధికి విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించ వద్దని సూచించారు. ఆలయా నికి సంబంధించి పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాల న్నారు. రాబో యే శివరాత్రి వరకు భక్తులకు ఇబ్బంది కలుగకుండా తాగు నీరు, మరుగుదొడ్ల నిర్మాణం వంటివి వెంటనే పూర్తి చేయాలన్నారు. కోటిలింగాలలో పారిశు ధ్యం నిర్వహణకు 2 లక్షల 99 వేల రూపాయల నిధులు మంజూర య్యాయని, మరో 3 లక్షల రూపాయల అవసరం ఉందని అధికారులు తెలిపా రని అవి కూడా మంజూరు చేస్తామని తెలిపారు. మండలానికి సంబంధించిన సాగు నీరు విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. గత ప్రభుత్వ పాలకులు పట్టించుకోక పోవడం వలన సుమారు రూ.20 వేల కోట్ల రూపా యలతో కాళేశ్వరం లింక్ 2 నిర్మాణం ద్వారా ఇక్కడి నీటిని సిద్దిపేటకు తరలిం చామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈసీ సుప్రియ, ఆలయ ఈవో కాంతారెడ్డి, తహశీల్దార్ శేఖర్, ఎంపీవో శ్రీనివాస్, మెఘా కంపెనీ అధికారులు రవి బాబు, శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, రాంరెడ్డి, రాంమోహన్‌రావు, మురళి, ఉదయ్, సందీ ప్‌రెడ్డి, శ్రీకాంత్‌రావు, శ్రీనివాస్, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

●కోటిలింగాల పార్వతీ కోటేశ్వర స్వామికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగరాజు శర్మ, అన్వేష్ శర్మ, కార్తీక్ శర్మలు పూజల అనంతరం స్వామి వారి శేష వస్త్రం కప్పి ఆశీర్వదించారు.

●వెల్గటూర్‌లోని పెద్ద వాగు సమీపంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థల పరిశీలన చేశారు. ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిన వెంటనే ఆలయ నిర్మాణ పనులు చేపడతామన్నారు.

## హైడ్రా కూల్చివేతలు ప్రజల సౌకర్యం కోసమే..

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): హైడ్రా కూల్చివేతలు ప్రజల సౌక ర్యం కోసమేనని, నాళాలను ఆక్రమించడం వల్ల వరద నీరు ఇళ్లకు చేరి ప్రజలకు ఇబ్బందిగా మారిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని 4వ వార్డులో రూ.20 లక్షలు, 3వ వార్డులో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మద్ధతు తోనే నా గెలుపు సాధ్యమైందని, రాజకీయాలు ఎన్నికల వరకేనని, అభివృద్ధి మాత్రం నిరంతర ప్రక్రియ అన్నారు. రూ.36 కోట్ల నిధులతో పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా ఏర్పాటు చేస్తున్నామని, దానికి సంబంధించిన పనులు జరుగుతున్నాయ న్నారు. జగిత్యాల యావర్ రోడ్డు నుంచి తిప్పన్నపేట, అనంతారం వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు ఏర్పాటుకు పూర్తి చేస్తాన న్నారు. పట్టణంలో కేంద్రీయ విద్యాలయం, ఏకలవ్య పాఠ శాల, కస్తూర్బా పాఠశాల మంజూరు కానున్నాయని, అందు కు ఎంపీ అర్వింద్ సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు క్యాదాసు నవీన్, చదువుల తిరుపతమ్మ, నారా యణ రెడ్డి, పంబాల రామ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు మండలంలోని వెల్దుర్తి గ్రామంలోని జంబుల వాగు, కొత్తగుంట వాగుపై ఉన్న కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మించాలని వెల్దుర్తి గ్రామ రైతులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

### ప్రభుత్వ పనితీరును విమర్శనాత్మక దృష్టితో చూడొద్దు

ప్రతిపక్షం మంచిని పరిగణలోకి తీసుకోవాలి

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

6



సమావేశంలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

### పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

8

## సమస్యలు పరిష్కరించరూ..

**ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ**



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లాలోని పలు మండలాల నుంచి 46 దరఖాస్తులు వచ్చినట్లు కార్యాలయ అధికారులు తెలిపారు.

- జగిత్యాల, ఆంధ్రజ్యోతి

### కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వండి

**నక్క సునీత,రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం**

నేను స్పెషల్ బీఈడీ చదివాను. అయినా ఉద్యోగం రాక పోవడంతో పాటు దివ్యాంగులైన ముగ్గురు పిల్లలను పోషిం చడం కష్టమవుతోంది. ప్రభుత్వం నాకు ఏదైనా ఉద్యోగ అవ కాశం ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఉద్యోగం ఇవ్వని పక్షం లో తనకు, తన పిల్లలకు ఆత్మహత్య చేసుకోవడానికి అను మతి ఇవ్వాలంటూ రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామా నికి చెందిన నక్క సునీత కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసింది. భర్త ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వలస వెళ్లాడని పేర్కొంది. కాంట్రాక్ట్ పద్ధతిలోనైనా ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలంది.



పిల్లలతో కలెక్టరేట్‌కు తరలివచ్చిన నక్క సునీత



ప్రజావాణికి తరలివచ్చిన ఎడ్ల నర్సమ్మ

### కుమారులు పట్టించుకోవడం లేదు

**ఎడ్ల నర్సమ్మ, అయోధ్య, రాయికల్ మండలం.**

నాకు ఇద్దరు కుమారులు, ఒక కుమారుడు. వ్యవ సాయం చేస్తున్నాడు. మరో కుమారుడు విదేశాలకు వెళ్లాడు. నేను కష్టపడి సంపాదించిన భూమిని ఇరువు రికి ఇచ్చాను. నాకు చేత కాకుండా అయినప్పటి నుంచి నా కుమారులు ఎవరు నన్ను పట్టించుకోవడం లేదు. వారికి నన్ను పోషించమని చెప్పండి లేదా నేను వారికి ఇచ్చిన భూమిని తిరిగి ఇప్పించండి.

### నా భూమి నాకు అప్పగించండి

**బానోతు శాంత, కోనాపూర్, సారంగాపూర్ మండలం**

70 ఏళ్ల క్రితం మా అన్న వద్ద భూమి కొనుగోలు చేశాను. అప్పటి నుంచి భూమి నేను సాగు చేస్తున్నా ను. కానీ ఇప్పుడు భూముల విలువ బాగా పెరగడంతో ఆ భూమి నాదేనని, ఆ భూమి ఇవ్వాలని, అన్న కొడుకు లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. 70 ఏళ్లుగా కబ్జా లో ఉన్న భూమి సర్వే నెంబర్లలో తప్పుగా ఉండటం వ ల్ల అన్న కొడుకు తన భూమి అంటున్నాడు. కాబట్టి నా భూమి నాకు అప్పగించగలరు.



కలెక్టరేట్‌తో గోడు వెల్లబోసుకుంటున్న బానోతు శాంత

### మతిస్థిమితం లేని యువకుడిని
## కుటుంబ సభ్యులకు అప్పగింత

ముత్తారం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం లేని యువకుడిని సపర్యలు చేసి వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. సోమవారం ముత్తారంలోని ఓ వాట్సాప్ గ్రూపులో మతిస్థిమితం లేని వ్యక్తి ఫొటో, కుటుంబసభ్యుల వివరాలతో కూడిన సమాచారం వచ్చింది. మండలంలోని ఖైదం బండ గ్రామంలో ఉన్నట్టుగా ఒకరికి సమాచారం అందడంతో వారి కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి తెలియజేశారు. వెంటనే యువకుడిని కుటుంబసభ్యులు వచ్చి తీసుకెళ్లారు. తప్పిపోయిన వ్యక్తి వివరాలు అడగగా వారిది భూపాల్‌పల్లి జిల్లా పెద్దకుంటపల్లి గ్రామం అని, కొద్దిరోజుల క్రితం ప్రేమ్ సింగ్(36) తప్పిపోయాడని వారి కుటుంబ సభ్యులు రమేష్, రాజన్న తెలిపారు. మానవత్వంతో వాట్సాప్ గ్రూపులో వచ్చిన మెసేజ్‌కు తక్షణమే స్పందించిన చెల్కల యుగేందర్, ముత్తారం కానిస్టేబుల్‌లు అశోక్,రమేష్ నాయక్, ఖైదంబండ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణు తదితరులకు యువకుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ తగాదాలతో ఒకరిపై దాడి

● ముగ్గురిపై కేసు నమోదు

జగిత్యాల క్రైం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : భూమి తగాదాల విషయంలో ఒకరిపై దాడి చేసిన కేసులో ముగ్గురిపై టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. గోవిందుపల్లికి చెందిన ఒర్సు అయిలయ్యకు సోదరులకు మధ్య ఉమ్మడి భూమి విషయంలో పాత పగలు ఉన్నాయి. ఇవి మనసులో పెట్టుకుని మరో సోదరుడు లస్మయ్యతో పాటు మరో ఇద్దరు అయిలయ్యపై దాడికి పాల్పడ్డారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# అసంపూర్తిగా హైలెవల్ వంతెనలు

● నిధులు సరిపోక నిలిచిన పనులు
● రాకపోకలకు ఇబ్బందులు
● అసంపూర్తి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరుతున్న ప్రజలు



గోన్యానాయక్ తండాలో అప్రోచ్ రోడ్డు లేక అసంపూర్తిగా ఉన్న వంతెన

వీర్నపల్లి, జనవరి6 (ఆంధ్రజ్యోతి) : వీర్నపల్లి మండలంలో హై లెవెల్ వంతెనల నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. రోజులు, నెలలు కాదు ఏకంగా సంవత్సరాలు గడుస్తున్నా పనులు అసంపూర్తిగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. పాలకులు, ఉన్నతాధికారులు అసంపూర్తిగా ఉన్న వంతెనల నిర్మాణాలపై దృష్టి సారించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న వంతెనలు పూర్తయి అందుబాటులోకి వస్తే వాహనదారుల ప్రయాణం సురక్షితంగా సాగు తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

● పూర్తికాని నిర్మాణాలు

వీర్నపల్లి మండలంలో అడవిపదిర, బావ్‌సింగ్ నాయక్ తండా గ్రామాల పరిధిలోని హైలెవెల్ వంతెనలు నిధులు సరిపోక పూర్తికాలేదు. అడవిపదిర గ్రామంలో రూ.2 కోట్ల ఎంఆర్‌ఆర్ గ్రాంట్ నిధులతో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. పిల్లర్ల దశలో వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గుత్తేదారు తాత్కాలిక రోడ్డు కూడా ఏర్పాటు చేయకపోవడంతో నడవలేని పరిస్థితి ఏర్పడింది. ధాన్యాన్ని తరలించేందుకు లారీలు రాకపోవడంతో గ్రామస్థుల సహకారంతో రైతులు తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసుకున్నారు. బావ్‌సింగ్ నాయక్ తండా గ్రామ పరిధిలోని గోన్యా నాయక్ తండాలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులతో వంతెన పనులు చేపట్టారు. అప్రోచ్ రోడ్డు, సైడ్ వాల్ నిర్మాణాలు ఆగిపోవడంతో ప్రజలకు అందుబాటులోకి రాలేదు. వంతెన నిర్మాణాలు పూర్తయ్యేందుకు అదనపు నిధులు అవసరం ఉందని ప్రభుత్వాలకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. అప్రోచ్ రోడ్లకు, స్లాబ్ పనులకు అదనపు నిధులు మంజూరైతే వంతెనల పనులు పూర్తయి ప్రజల ఇబ్బందులు తొలుగుతాయి. వర్షాకాలంలో వాగులు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు పక్క గ్రామాల మీదుగా తిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు మారుమూల అటవీ గ్రామాలపై దృష్టి సారించాలని, అసంపూర్తి వంతెనల పనులను పూర్తి చేసి ప్రజల అవస్థలను తొలగించాలని కోరుతున్నారు.



అసంపూర్తిగా ఉన్న అడవిపదిర వంతెన

## దాడికి పాల్పడ్డ వ్యక్తికి ఒక రోజు శిక్ష

● కోర్టు సమయంలో రోజంతా నిలబడి ఉండాలంటూ తీర్పు

జగిత్యాల క్రైం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బూతులు తిడుతూ బండ రాళ్లతో దాడి చేసిన వ్యక్తికి కోర్టు సమయంలో రోజంతా నిలబడి ఉండడంతో పాటు రూ. 1,000 జరిమానా విధిస్తూ జగిత్యాల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ సోమవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కోనరావుపేట గ్రామానికి చెందిన అర్మూర్ గణేష్ అనే వ్యక్తి మరో 15 మందితో కలిసి 2020 సంవత్సరంలో గ్రామ శివారులో ఉన్న చెరువు కట్టమీదికి దొంగతనంగా చేపలు పట్టేందుకు వెళ్లారు. ఈ సమయంలో మెండె రమేష్ అనే వ్యక్తి వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నాడు. చెరువు కట్టమీద ఉన్న వారిని చూసి ఇంత మంది కలిసి ఎటు వెళుతున్నారని ప్రశ్నించడంతో గణేష్ అనే వ్యక్తి అకారణంగా బూతులు తిడుతూ బండ రాళ్లతో దాడికి పాల్పడ్డాడు. అదే రోజు బాధితుడు రమేష్ తండ్రి మెండె చిన్న భూమయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి సరైన సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ కేసు వాదించారు. నేరం రుజువు కావడంతో ముద్దాయికి కోర్టు సమయంలో ఒక రోజు నిలబడి ఉండాలని శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్

జ్యోతినగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గంజాయిని తరలిస్తున్న ఇద్దరు యువకులను సోమవారం ఎన్టీపీసీ రింగు రోడ్డు సమీపంలో ఎన్టీపీసీ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 225 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్టీపీసీ ఏరియాలో కొంతమంది యువకులు గంజాయిని సరఫరా చేస్తున్నారనే సమాచారం మేరకు ఎన్టీపీసీ ఎస్ఐ టి ఉదయ్ కిరణ్ తన సిబ్బందితో తనిఖీలు చేశారు. ఎన్టీపీసీ పీటీఎస్ రింగురోడ్డు వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు యువకులను సోదా చేయగా వారి వద్ద గంజాయి లభించింది. పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టగా గంజాయిని తరలిస్తున్నది ప్రగతినగర్‌కు చెందిన హ్రితిక్ బిహారీ, పీకేరామయ్యకాలనీకి చెందిన గుండ్ల రవివర్మ తేలింది. వీరిద్దరు స్థానిక ఖాజీపల్లికి చెందిన మేకల అభిలాష్ నుంచి గంజాయిని కొనగోలు చేసి తీసుకువెళ్తుండగా పోలీసులకు చిక్కారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.

## ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఇల్లంతకుంట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): వంతడుపులలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వల్లంపట్ల గ్రామానికి చెందిన రామంచ మంజుల, గీత గాయపడ్డారు. ఇద్దరూ ద్విచక్రవాహనంపై వస్తుండగా కారు ఢీకొని గాయపడ్డారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యాపారి ఆత్మహత్య



రమణారెడ్డి(ఫైల్)

కరీంనగర్ క్రైం/ఇల్లంతకుంట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన ఫర్టిలైజర్ వ్యాపారి తడకమడ్ల రమణారెడ్డి(40) ఆత్మహత్య చేసుకున్నాడని కొత్తపల్లి పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన రమణారెడ్డి ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు కరీంనగర్‌కు వెళుతున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి బంధువు కారు తీసుకుని కరీంనగర్‌కు బయలుదేరాడు. సాయంత్రం 4:30 గంటలకు రమణారెడ్డి సమీప బంధువు శ్రీనివాస్‌రెడ్డికి ఫోన్ చేసి అప్పులు ఎక్కువయ్యాయని, ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది తాను క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకుంటున్నా.. అని చెప్పి ఫోన్ స్విచాఫ్ చేశాడు. వెంటనే రమణారెడ్డి కుటుంబ సభ్యులు అతని కోసం కరీంనగర్ దారిలో వెతకగా రాత్రి 8 గంటల ప్రాంతంలో కొత్తపల్లి మండలం బద్దిపెల్లి రైతు వేదిక సమీపంలో కారులో పురుగుల మందు తాగి మృతిచెంది ఉన్నాడు. రమణారెడ్డి వల్లంపట్ల గ్రామంలో సహస్ర పెస్టిసైడ్, ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ షాపు నిర్వహిస్తున్నాడు. గ్రామంలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి కరీంనగర్‌లోని ఇద్దరు వ్యాపారులకు, సిద్ధిపేటలోని మరి కొంతమందికి విక్రయించాడని, ఆ డబ్బులు రాలేదని, రైతులకు డబ్బులు చెల్లించాల్సి ఉందని, మరో వైపున అప్పులు అధికమవటంతో ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య అనిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తపల్లి పోలీసులు తెలిపారు.

## మద్యం మత్తులో కిందపడి మహిళ మృతి

జ్యోతినగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): చైతన్యపురి కాలనీలో మద్యం మత్తులో కిందపడి తిప్పట్ల కమల(48) అనే మహిళ మృతి చెందింది. ఎన్టీపీసీ పోలీసుల కథనం ప్రకారం.. చైతన్యపురి కాలనీకి చెందిన కమలకు చాలాకాలంగా మద్యం తాగే అలవాటుంది. కమల సమీపంలోని ఇటుకల తయారీ కేంద్రంలో పని చేస్తోంది. ఈ క్రమంలో ఆదివారం పరిశ్రమ సెలవు కావడంతో కమల ఏమీ తినకుండా ఉదయం నుంచే మద్యం తాగింది. రాత్రి 8.30 గంటల సమయంలో అకస్మాత్తుగా ఇంటి సమీపంలో కమల కిందపడిపోయింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కొడుకు సందీప్ గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించాడు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కమల మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కొడుకు సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తిరుపతి తెలిపారు.

## స్విమ్మింగ్ పూల్ నిర్వాహకుడికి ఏడాది జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): పర్యవేక్షణ లోపంతో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒకరి మృతికి కారణమైన సిరిసిల్ల పట్టణం చిన్నబోనాలకు చెందిన చల్ల రవి(42) అనే స్విమ్మింగ్‌పూల్ నిర్వాహకుడికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ. 2వేల జరిమానా విధిస్తూ సోమవారం సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ తీర్పు వెల్లడించారని టౌన్ సిఐ కృష్ణ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం.. 21 మార్చి 2015లో సిరిసిల్ల పట్టణం విద్యానగర్‌కు చెందిన మెరుగు శివ(23) ఈత నేర్చుకునేందుకు విద్యానగర్ స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లాడు. ఈత రాక నీటిలో మునిగి మృతి చెందాడు. శివ తండ్రి మురళీధర్ ఫిర్యాదుతో కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. మెజిస్ట్రేట్ కేసు పూర్వ పరాలను పరిశీలించారు. చల్లరవికి ఏడాది జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా విధించారు. ఇదే విధంగా రూ. 50 వేల పరిహారం మృతుడి కుటుంబానికి చెల్లించాలని తీర్పు ఇచ్చారు.

## భవనంపై నుంచి పడి మేస్త్రి మృతి

కరీంనగర్ క్రైం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జ్యోతినగర్‌లో నిర్మాణంలో ఉన్న ఒక భవనం రెండో అంతస్థు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి కరంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామానికి చెందిన సుతారి నేతి తిరుపతి(47) మృతిచెందాడు. తిరుపతి సోమవారం ఉదయం కరీంనగర్ జ్యోతినగర్‌లోని ఒక భవనం నిర్మాణం పనులకు వచ్చాడు. రెండో అంతస్థులో గోడపై నిలబడి ప్లాస్టరింగ్ చేస్తుండగా కాలుజారి కిందపడినట్లు పోలీసులు తెలిపారు. తిరుపతిని వెంటనే 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్ రెండో టౌన్ పోలీసులు తెలిపారు.

## డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య



సిద్దార్థరెడ్డి (ఫైల్)

మెట్‌పల్లి రూరల్, జనవరి, 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేంపేట గ్రామంలో తల్లిదండ్రులు కాలేజీకి వెళ్లి చదువుకోవాలని చెప్పినందుకు మనస్తాపానికి గురైన డిగ్రీ విద్యార్థి సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మారు జనార్ధన్‌రెడ్డి అనే రైతుకు కూతురు, మారు సిద్దార్థ రెడ్డి(19)లు ఉన్నారు. కొడుకును మంచి చదువులు చదిపించాలని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేర్పించాడు. సిద్ధార్థడ్డికి చదువుపై ఆసక్తి లేక 15 రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. తల్లిదండ్రులు కాలేజీకి వెళ్లి చదువుకోవాలని పదేపదే చెబుతున్నా వాయిదాలు వేసుకుంటూ ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై ఇంటిపైన ఉన్న తన గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పథకం ప్రకారమే పాప అపహరణ?

● అంతర్ రాష్ట్రాలకు పోలీసు బృందాలు ● సీసీ పుటేజీల ఆధారంగా అనుమానితుల చిత్రాల విడుదల

సిరిసిల్ల క్రైం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో బాలిక అపహరణ పథకం ప్రకారమే జరిగినట్లు తెలుస్తోంది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండంలోని చింతలపల్లికి చెందిన లాస్య, మధు దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమార్తె హాస్టల్‌లో ఉండి విద్యాభ్యాసం చేస్తుండగా నాలుగేళ్ల చిన్నారి అద్విత తల్లి వద్ద ఉంటోంది. తండ్రి మధు కొమురవెల్లి దేవస్థానంలో పూజారిగా పని చేస్తున్నాడు. భార్య లాస్య మానసిక స్థితి, ఆరోగ్యం సరిగా లేదు. దీంతో ఆమె అప్పుడప్పుడు వేములవాడ దేవస్థానానికి వచ్చి నిద్రచేసి మొక్కులు చెల్లించుకుంటుంది. దేవస్థానంలో లాస్యకు ఓ మహిళతో పరిచయం ఏర్పడింది. రాజన్న సన్నిధిలో నిద్రచేసి ధారణ చేసుకుంటే ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల సమస్యలు తొలిగిపోతాయని ఆ మహిళ లాస్యను నమ్మించింది. దీంతో డిసెంబరు 15, 2024న నాలుగేళ్ల కూతురు అద్వితతో కలిసి లాస్య రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి వచ్చినట్లు బంధువుల ద్వారా బయటపడింది. ఆలయ పరిసర ప్రాంతంలో లాస్య నిద్రచేస్తున్న క్రమంలో సోదరుడు స్వామి తెలుసుకొని వేములవాడకు వచ్చి పట్టుకున్నాడు. అయితే చిన్నారి అద్విత తల్లి లాస్యతో లేకపోవడాన్ని గమనించిన సోదరుడు ప్రశ్నించడంతో పొంతన లేని సమాధానాలు చెప్పింది. అనుమానం వచ్చిన గంగస్వామి చిన్నారి అద్విత కనిపించడంలేదని డిసెంబరు 28, 2024న వేములవాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

### సీసీ పుటేజీల ద్వారా గుర్తింపు

లాస్యతోపాటు కూతురు అద్విత ఉన్నట్లు సీసీ పుటేజీల ద్వారా పోలీసులు గుర్తించారు. వారితో పాటు మరో మహిళ ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించడంతో వెంటనే ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా మూడు బృందాల ద్వారా దర్యాప్తు ముమ్మరం చేశారు. ముగ్గురు మహిళలు చిన్నారిని అపహరించినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అపహరించిన చిన్నారితోపాటు ముగ్గురు మహిళలు వేములవాడ బస్టాండ్ నుంచి కరీంనగర్ ద్వారా వరంగల్‌కు చేరుకున్నట్లు పోలీసులు సీసీ పుటేజీల ద్వారా గుర్తించారు. మూడు సరిహద్దులు దాటి వెళ్లిందని పోలీసులు భావిస్తున్నారు.

### ఐదు బృందాలతో గాలింపు చర్యలు

బాలిక అపహరణను సవాల్‌గా తీసుకున్న ఎస్పీ అఖిల్ మహాజన్ వెంటనే ఐదు బృందాల ద్వారా 34 మంది పోలీసులతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ బృందాల్లో ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్సైలు, 27మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. మూడు రోజులుగా తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో గాలిస్తున్నారు. రాజన్న ఆలయం పరిసరాల్లోని సెల్ టవర్‌ల ద్వారా కాల్‌డాటాను సేకరించారు. దాదాపు 41,500 పైగా ఫోన్‌కాల్స్ సెల్‌ఫోన్ టవర్‌ల ద్వారా ఫోన్ కాల్స్‌ను పరిశీలిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో మహిళలు తిరిగిన చిత్రాలను, బాలిక చిత్రాన్ని సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బాలిక ఆచూకీ తెలిపినవారికి వారికి పారితోషికం ఇస్తామని పోలీసులు ప్రకటించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో మంటలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలోని తాళం వేసి ఉన్న జక్కుల జ్యోతి ఇంట్లో సోమవారం షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. గమనించిన చుట్టుపక్కల వారు తాళం పగులగొట్టారు. అప్పటికే దుస్తులు, గృహోపకరణాలు కాలిబూడిదయ్యాయి. జ్యోతి ఇంటికి తాళం వేసి సంతకు వెళ్లింది. ఇంట్లోకి వచ్చే విద్యుత్ మీటరు ద్వారా కరెంటు తీగలు ఒకదానికి ఒకటి తగిలి ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుడు ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు.

# ప్రభుత్వ పనితీరును విమర్శనాత్మక దృష్టితో చూడొద్దు

● దశవారీగా హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
● ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల అగ్రికల్చర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఏడాది కాలంలో అన్ని హామీలు అమలు చేయడం ఏ ప్రభుత్వానికి సాధ్యంకాదని, అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ పనితీరును కేవలం విమర్శనాత్మక దృష్టితో చూడడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో హామీల అమలుకు ప్రణాళికను సిద్ధం చేసి, దశల వారీగా హామీలను అమలు చేస్తుందన్నారు. ఆనాడు వైయస్‌ఆర్ ఉచిత విద్యుత్ అమలు చేస్తే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.200 యూనిట్ల విద్యుత్, వంట గ్యాస్, ఉచిత రవాణా అమలు చేస్తుందన్నారు. బీజేపీ నాయకులు రుణమాఫీ గురించి కనీసం ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడతల వారీగా ఐదేళ్లలో రుణమాఫీ చేయగా, రెండోసారి అధికారంలోకి వచ్చాక కేవలం రూ.75 వేల లోపు వారికే పరిమితం చేసిందన్నారు. ఇటీవల ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2లక్షల వరకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. ఏ విధమైన ఆంక్షలు లేకుండా ఎకరాకు రూ.12 వేల భరోసాకింద చెల్లించేందుకు క్యాబినేట్ నిర్ణయించడం హర్షణీయం అని, ప్రతిపక్షం సైతం హర్షాతిరేకాలు వ్యక్తం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర బాధ్యులు బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మీ దేవేందర్‌రెడ్డి, బల్దియా ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్‌బాబు, ప్యాక్స్ వైస్‌చైర్మెన్ శీలం సురేందర్, సీనియర్ నాయకులు రాధాకిషన్‌రావు, గుంటి జగదీశ్వర్, పుప్పాల అశోక్, యూత్ కాంగ్రెస్ బాధ్యులు బీరం రాజేష్ తదితరులున్నారు.

# మద్యం మత్తులో యువకుల వీరంగం : కేసు నమోదు





వివరాలను వెల్లడిస్తున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

కోల్‌సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని హనుమాన్ నగర్‌లో ఆదివారం రాత్రి ముగ్గురు వ్యక్తులు మద్యం మత్తులో వీరంగం సృష్టించారు. ఒక ఇంటి ముందు పార్కు చేసిన ఆటో, సీసీ కెమెరాను ధ్వంసం చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ ఘటనకు పాల్పడిన తాండ్ర విశ్వతేజ, గడ్డం అరుణ్‌కుమార్, పట్ల సాయితేజను సోమవారం అరెస్టు చేసినట్టు సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. తాండ్ర విశ్వతేజ పుట్టిన రోజు సందర్భం గా స్నేహితులైన అరుణ్‌కుమార్, సాయితేజకు పార్టీ ఇచ్చారన్నారు. ముగ్గురు కలిసి హనుమాన్‌నగర్‌లో సీసీ కెమెరాలు, ఆటోను ధ్వంసం చేశార న్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.

# అక్రమంగా ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్

● అధికారులకు గ్రామస్థుల ఫిర్యాదు





మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

మెట్‌పల్లిటౌన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఓ వ్యక్తి తనకు ఉన్న స్థలం కాక ప్రభుత్వ స్థలాన్ని కూడా తన ఖాతా కిందకి వేసుకుని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పేరు మీద ఉన్నదాని కంటే ఎక్కువగా ఆక్రమించి అనుమానం రాకుం డా భార్య పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దీనికి అధికారులు ఎలా సహకరించారో ఏమో కానీ అక్రమ రిజిస్ట్రేషన్ మాత్రం జరిగిపోయింది. గ్రామ పంచాయతీ రికార్డుల ప్రకారం సదరు వ్యక్తికి 106 గజాల ప్లాట్ ఉన్నది. కానీ మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే సరికి ఆ స్థలం కాస్తా 229 గజాలుగా మారింది. సదరు కబ్జాదారుడు పట్టణంలోని ఓ డాక్యుమెంట్ రైటర్ సహకారంతో ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌కు తెరలేపాడు. సదరు డాక్యుమెంట్ రైటర్ అందినకాడికి దండుకుని ప్లాట్ వద్దకు వెళ్లి కొలతలు తీసుకోకుండానే కబ్జాదారుడి భార్య పేరు మీద అక్రమంగా గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించాడు. గత ఏడాది అక్టోబరు 23లో డాక్యుమెంట్ నెంబర్ 3751-2024 పేరు మీద రిజిస్ట్రేషన్ చేసారు. వారం రోజుల క్రితం కబ్జాదారుడు తన ఇంటి ముందు ఉన్న రోడ్డుపై కారు, బండరాళ్లను అడ్డుపెట్టడంతో కాలనీవాసులు ప్రశ్నించారు. ఈ క్రమంలో అసలు విషయం బయటపడింది. దీనిపై కాలనీవాసులు స్థానిక గ్రామ పంచాయతీలో ఫిర్యాదు చేయగా 106 గజాలు ఉన్నట్లు వెలుగులోకి రావడంతో బాధితులు మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారానికి సాక్షులుగా ఉన్న నలుగురు వ్యక్తులు తమకు అసలు విషయం తెలియక సాక్షులుగా సంతకం చేశామని ఆ డాక్యుమెంట్‌ను క్యాన్సల్ చేయాలని సబ్ రిజిష్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మెట్‌పల్లి సబ్ రిజిష్టర్ మహ్మద్ అసిఫోద్దీన్‌ను వివరణ కోరగా అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగింది వాస్తవమేనని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి రిజిస్ట్రేషన్ క్యాన్సల్ చేసి బాధ్యులపై కేసు నమోదు చేస్తామన్నారు. అదే విధంగా డబ్బా కార్యదర్శి రవళిని వివరణ కోరగా సదరు వ్యక్తి గ్రామ పంచాయతీ రికార్డుల ప్రకారం 106 గజాలు మాత్రమే ఉందని తెలిపింది. 5వ వార్డుకు చెందిన ప్రజలు ఫిర్యాదు చేశారని దానిపై విచారణ చేపట్టిన్నట్లు తెలిపారు. అక్రమ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## దాడి కేసులో ఆరు నెలల జైలు శిక్ష

జగిత్యాల క్రైం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): పాత కక్షల నేపథ్యంలో మహిళపై దాడి చేసిన కేసులో ఒకరికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ. 200 జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు న్యాయమూర్తి శ్రీనిజ కోహీర్‌కార్ సోమవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బడుగు దుబ్బరాజుకు అదే గ్రామానికి చెందిన మల్యాల దుబ్బరాజంకు మధ్య దారి విషయంలో పాత కక్షలు ఉన్నాయి. ఇదే కారణంలో దుబ్బరాజుపై కటింగ్ ప్లేర్‌తో దుబ్బరాజం దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో ముద్దాయికి జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. శిక్ష పడడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## పోగొట్టుకున్న ఉంగరం బాధితురాలికి అప్పగింత

కరీంనగర్ క్రైం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ లక్ష్మీనగర్‌కు చెందిన సాన తేజశ్విత బంగారు ఉంగరం పోగొట్టుకోగా రెండో టౌన్ పోలీసులు బాధితురాలికి తిరిగి అప్పగించారు. వారం రోజుల కిందట సాన తేజశ్విత ముకరంపురలోని ఒక షాపింగ్‌మాల్‌కు వెళ్లిన సమయంలో తన చేతికి ఉన్న బంగారు ఉంగరం పడిపోగా ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండో టౌన్ పోలీసులు ఆ మాల్‌లోని సీసీ కెమెరాల ఆధారంగా బంగారు ఉంగరాన్ని తీసుకున్న వ్యక్తులను గుర్తించి సోమవారం ఆ ఉంగరాన్ని యజమానురాలికి భద్రంగా అప్పగించారు. ఉంగరాన్ని తీసుకున్న వ్యక్తులను గుర్తించి, వెదికి పట్టుకున్న కానిస్టేబుల్ మల్లయ్యను రెండో టౌన్ సీఐ కె.సృజన్‌రెడ్డి అభినందించారు.

## చికిత్స పొందుతూ బాలుడి మృతి

హుజూరాబాద్‌రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెల్పూర్ గ్రామంలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు గాయపడగా, రెండు వారాల పాటు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొండపాటి రాజిరెడ్డి-రాణి దంపతుల రెండో కుమారుడు రత్నాకర్‌రెడి(6) గత సంవత్సరం డిసెంబర్ 21న ఉదయం చాక్లెట్ కొనుకునేందుకు హుజూరాబాద్-జమ్మికుంట ప్రధాన రహదారి దాటుతుండగా హుజూరాబాద్ నుంచి జమ్మికుంట వైపు వస్తున్న ఓ కారు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టడంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాలుడి మృతదేహాన్ని చూస్తూ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడి తాతయ్య ఆదిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక


వినయ్‌కుమార్

వేములవాడ రూరల్, జనవరి 06(ఆంధ్రజ్యోతి): మండలంలోని నూకల మర్రికి చెందిన కట్ట వినయ్‌కుమార్ జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపిక య్యాడు. చెన్నైలోని వెల్‌టెక్ యూని వర్సిటీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనున్నాడు. వినయ్ శాతవాహన యూనివర్సిటీలో ఎంబీఏ చదువుతూ గతేడాది జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా యువజన సంఘా ల అధ్యక్షుడు సోమినేని బాలు, చైతన్య యూత్‌క్లబ్ అధ్యక్షుడు చందనం కిషోర్, జాతీయస్థాయి చెస్ కోచ్ పొత్తూరి అనీల్ అభినందించారు.

## విద్యుత్ లైన్లకు దూరంగా పతంగులు ఎగరవేయాలి

**- ఎస్ఈ రమేశ్‌బాబు**

గణేశ్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్లకు దూరంగా ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగరవేయాలని టీజీ ఎన్‌పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ సూపరిం టెండింగ్ ఇంజనీర్ మేక రమేశ్‌బాబు అన్నారు. కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఈ మాట్లాడుతూ విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పతంగులు ఎగురవేయొద్దని సూచిం చారు. పతంగులు, మాంజాలు విద్యుత్ లైన్లపై, ఇతర విద్యుత్ పరికరాలపై పడితే విద్యుత్ సరఫరాలో అంతరాయంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. దారాలతో ఉన్న పతంగులే తప్ప చైనా మాంజాలతో కూడిన వాటిని వాడొద్దని సూ చించారు. మాంజాదారాలతో పక్షులతో పాటు మనుషులకు కూడా గాయాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు. గాలిపటం ఎగురవేస్తూ కరెంటు తీగలకు చుట్టుకుంటే కర్ర సహాయంతో లేదా ఇనుప పైపులాంటి వాటితో తొలగించే ప్రయత్నం ఎట్టి పరిస్థితిల్లో చేయరాదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పు డు తప్పకుండా గమనించాలన్నారు. పిల్లల ను తెగిన, కింద పడిన విద్యుత్ వైర్లను తాకని వ్వొద్దన్నారు. ఒకవేళ విద్యుత్ వైర్లపై, విద్యుత్ పరికరాలపై పతంగులు, మాంజా లు తెగి ఉంటే వెంటనే విద్యుత్ శాఖ వారి 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు గాని లేదా సమీప విద్యుత్ కార్యాలయంలో గాని సమాచారం అందించాలని సూచించారు.

# బంతిపూలతో సిరుల పంట

## సంప్రదాయ పంటల స్థానంలో పూల సాగు

ఒకప్పుడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వరి ఎక్కువగా సాగు చేసేవారు. కొద్ది పత్తి, మొక్కజొన్న తదితర పంటలు పండించేవారు. ఏదైనా ప్రతికూల పరిస్థితులు ఎదురైతే పెద్ద మొత్తంలో నష్టపోయేవారు. ప్రస్తుతం పరిస్థితి మారింది. రైతులు సాంప్రదాయ పంటల నుంచి వాణిజ్య పంటల వైపు మరలుతున్నారు. సీజనల్‌గా డిమాండ్ ఉన్న వాటిని పండిస్తూ లాభాలు సాధిస్తున్నారు. ప్రస్తుతం మల్లన్న బోనాలు, సంక్రాంతి, అయ్యప్ప పూజలు జోరుగా సాగుతున్నాయి. ఈ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రైతులు బంతిపూలు సాగు చేశారు. అవి కోతకు వచ్చాయి. మార్కెట్‌లో మంచి ధర, డిమాండ్ ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





కోనరావుపేట మండలం మంగళపల్లెలో సాగు చేస్తున్న బంతితోట

ఓదెల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని ఓదెల, కొలనూర్, గోపరపల్లి పొత్క పల్లి, గుంపుల, గూడెం శివారుల్లో, మడక, పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాల్లో పలువురు రైతులు బంతిపూల తోటలను సాగు చేసు న్నారు. తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడి రావడంతో వారు సంతోషం చేస్తున్నారు. అందుబాటులో మార్కెటింగ్ సౌకర్యం ఉండ డంతో ఖర్చులు తగ్గాయని, మంచి ధర లభిస్తోందని రైతులు అంటున్నారు. 20 గుంటల భూమి ఉన్నా.. ఆ స్థలంలో ముద్ద బంతి, రిక్కబంతి తోటలు సాగు చేస్తున్నారు. బతుకమ్మ, దీపావళి పండుగలకు పెద్ద ఎత్తున పూలు అమ్ముడుపోయాయి. రైతులు, ఇప్పుడు గ్రామాల్లోని ప్రతీఇంటిలో పట్నాలు, అయ్యప్ప మెట్ల పూజలు, వివాహాల డెకరేషన్లకు, శుభకార్యాల అవసరాలకు కేజీల కొద్ది పూలను విక్రయిస్తున్నారు. దీంతో ముద్దబంతి పూలకు మంచి డిమాండ్ ఉంది. కిలో ముద్దబంతి

**● తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి**

పూలు 100 నుంచి 120 రూపాయల చొప్పున అమ్ముడుపోతున్నాయి. తోటకు ఎలాంటి మందులు అవసరం లేకుండా, వాతావరణం అనుకూలిస్తే ఆశించిన దానికంటే ఎక్కువ దిగుబడి వస్తుంది. ప్రతిరోజు ఒక రైతు 10 కిలోల నుంచి 25 కిలోల అమ్ముతున్నారు.


కొలనూర్‌లో సాగు చేస్తున్న బంతితోట

● **కోనరావుపేట:** పూల సాగు లాభదాయకంగా ఉండడంతో పలువురు రైతులు ఆసక్తి చూపు తున్నారు. పండుగలు, శుభకార్యాల సీజన్లలో ఎక్కువగా సాగు చేస్తున్నారు. కోనరావుపేట మండలం మంగళపల్లి సుమారు 150 రైతు కుటుంబాలు వ్యవసాయం తోపాటు పూల తోటలు సాగు చేస్తున్నాయి. సాధారణ పంటలతోపాటు బంతి, చామంతి, జర్మనీ, మల్లె పూల పంటలు వేస్తున్నారు. పండుగలకు, శుభకార్యాలయాల సమయంలో ఎక్కువగా సాగు చేస్తున్నారు. సీజన్‌లో బంతిపూలు కిలో 120 రూపాయల వరకు విక్రయి స్తారు. సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్ పట్టణాలకు తరలిస్తారు. సీజన్‌లో పూల తోటలపై నెలకు లక్ష రూపాయల వరకు సంపాదిస్తారు.

### ఆర్థిక భారం ఉండదు

**- తోకల తిరుపతిరెడ్డి, రైతు, పొత్కపల్లి**



పూలతోటల సాగువల్ల నిరంతరం చేతుల్లో డబ్బులు ఉంటాయి. చిన్నచిన్న అవసరాలకు డబ్బులు అందుబాటులో ఉండి ఆర్థిక భారం మీద పడకుండా అవసరాలు తీరుతున్నాయి. ఒకే భూమిలో ఒకే రకమైన పంట వేయకుండా ఇలాంటి తోటలను సాగు చేసుకుంటే భూసారం కూడా పెరుగుతుంది. ప్రస్తుతం బంతిపూలు కిలోకు 120 రూపాయల వరకు ధర పలుకుతోంది.

### పండుగల సమయంలో చేతికందేలా సాగు చేస్తాం

**- సాండేసారి రవి, రైతు, మంగళపల్లి**



వ్యవసాయానికి నీరున్నప్పుడు వరి, పత్తి పంటలు సాగు చేస్తాం. నీరు తక్కువ ఉన్న సమయంలో పూల తోటలు, కూరగాయల పంటలను సాగు చేస్తాం. శుభకార్యాలు, పండుగల సమయంలో ఎక్కువగా పూల తోటలు సాగు చేసి విక్రయిస్తాం.

### సీజన్‌లో పూల తోటలు

**- బోరుగాయ మల్లయ్య, రైతు, మంగళపల్లె**



పండుగలు, శుభకార్యాలు ఉన్న సమయంలో పూల తోటలు చేస్తాం. మంగళపల్లెలో ఎర్ర బంతి, పసుపు బంతి, జర్మనీ బంతి, మల్లె తోటలు ఎక్కువగా సాగు చేస్తారు. పూల తోటలతో అధిక లాభాలు వస్తున్నాయి.

## రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన క్రీడాకారులు

సిరిసిల్ల టౌన్ జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు వివిధ విభా గాలలో సత్తా చాటారని సోమవారం మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్వామి తెలిపారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 4, 5 తేదీలలో జరిగిన 11వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పురుషులు, మహిళల విభాగంలో 12 ఈవెంట్లలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు 8 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని తెలిపారు. అందులో రెండు స్వర్ణం, మూడు రజితం, ఎనిమిది కాంస్య పతకా లు, ప్రశంసా పత్రాలు సాధించారని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగ స్వామి, చింత లపల్లి మునీందర్ రెడ్డిలు తెలిపారు. పురుషుల విభాగంలో 10 కిలోమీటర్ల రన్నింగ్‌లో కే అశోక్ కాంస్య పథకం, లాంగ్ జంప్ లో జే. మహేందర్ కాంస్య పతకం, జీ. రామచంద్రం కి 100 మీటర్స్ రన్నింగ్, లాంగ్ జంప్ లో కాంస్య పతకం, 5 కిలో మీటర్ల వాకింగ్‌లో జీ. భాస్కర్ రెడ్డి కాంస్య పతకం, లాంగ్ జంప్‌లో జీ. సత్యనారాయణ రెడ్డి కాంస్య పతకం సాధించారని తెలిపారు. మహిళల విభా గంలో వీ కిలో మీటర్ల వాకింగ్‌లో ఎం. లావణ్య బంగారు పతకం, బాహటే బెలా 800 మీటర్స్‌లలో రజత పతకం, 5 కిలో మీటర్ వాకింగ్‌లో కాంస్య పతకం, 1500 మీటర్స్ రన్నింగ్‌లో బంగారు పతకం, ఎం లక్ష్మీ 800 మీటర్స్ రన్నింగ్‌లో రజిత పత కం, 1500 మీటర్స్ రన్నింగ్‌లో రజత పథ కం సాధించారని తెలిపారు.

## వెటరన్ అథ్లెటిక్స్‌లో మూడు పతకాలు


పతకం అందుకుంటున్న మధుసూదన్

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జిల్లాకు చెందిన మధుసూదన్ మూడు పతకాలను సాధించాడు. హైదరా బాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 4, 5వ తేదీల్లో జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో 75 సంవత్సరాల విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి పోటీ పడ్డ ఆయన ఐదు కిలోమీటర్ల రేస్‌వాక్‌లో బంగారు పతకం, 200 మీటర్లు, 400 మీట ర్ల పరుగు పందెంలో కాంస్య పతకాలను సాధించాడు. ఈ సందర్భంగా మధుసూ దన్‌ను డీవైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శు లు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి అభినందించారు.

## లక్ష డప్పులు.. వెయ్యి గొంతుల సదస్సును విజయవంతం చేయండి

గన్నేరువరం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మాదిగల హక్కుల కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా కళా ప్రదర్శన విజయవంతం చేయాలని ఉమ్మ డి కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ మాదిగ కళామండలి ఇంచార్జి రామంచ భరత్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించారు.

## ఆకట్టుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన


విద్యార్థులు తయారు చేసిన రామ మందిరం నమూనా

కరీంనగర్ రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారు తీగలగుట్టపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు వాడి పడేసిన వస్తువు లతో గృహోపకరణాలు, రామ మందిరం తయారు చేసి ఆకట్టుకున్నారు. వాడేసిన దారపు రీళ్లు, కొబ్బరి పెంకులు, గాజులు, ప్రమిదలు, జండుబామ్ బాటిల్స్, అట్ట ముక్కలు, ఐస్‌క్రీమ్ పుల్లలు, వాడేసిన పెన్ రీఫిల్స్ వంటి వాటిని ఉపయోగించి అయోధ్య రామమందిరం తయారు చేశారు. నేషనల్ గ్రీన్ కోర్ ప్రాజెక్టులో భాగంగా పాఠశాలకు చెందిన సాత్విక, రఘు వర్దన్ అనే విద్యార్థులు వ్యర్థ వస్తువులతో రామమందిరంతో పాటు, శివలింగం, పూల సజ్జ వంటి ఇతర అలంకరణ సామగ్రిని తయారు చేశారు. విద్యార్థులను ఉపాధ్యాయలు అభినందించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను తొలగిస్తే ఊరుకోం

**● ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్**

సుభాష్‌నగర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులను తొలగించాలని చూస్తే ఊరుకోబోమని, అందరం కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగం ఊడగొడతామని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ హెచ్చరించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి చేసిన వారిపై కేసులు పెట్టకపోతే భారతరత్న ఇస్తారా అంటూ కేటీఆర్ తీరుపై మండిప డ్డారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయి ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్నారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతమతమవుతున్నాడని అన్నారు. తెలంగాణలో బీజేపీ అసలే లేదని, ఇక్కడ తమ్ముడు బండి సంజయ్ ఎంపీగా ఉండి ఏమీ చేయలేకపోతున్నారని ఆరోపించారు. దేశంలో చంద్రబాబు, మోదీలకు వయస్సు అయిపోయిందని, భవిష్యత్ రాజకీయ పార్టీలన్నీ తనవైపే చూస్తున్నాయని అన్నారు. పవన్ సనాతన ధర్మం అంటూనే క్రిస్టియన్ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారని తెలిపారు. సినిమా వాళ్ల నుంచి డబ్బులు అందగానే తెలంగాణలో మళ్లీ ఎప్పటిలాగే బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు పెంచడాలు


మాట్లాడుతున్న ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

ఉంటాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులు సర్పంచులుగా పోటీ చేసి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాల న్నారు. రూ.1.5 లక్షల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడితే కేసీఆర్ రూ. 7లక్షల కోట్ల అప్పు చేశాడని, ఇపుడు రేవంత్‌రెడ్డి మరో లక్షా 30 వేల కోట్లు అప్పులు చేసాడని అన్నారు. తనకో సమ్మిట్ పెట్టే అవకాశం ఇస్తే రాష్ట్రానికి కోట్లాది నిధులు తెస్తానని కేఏ పాల్ తెలిపారు.

## జడ్‌ఎల్‌డీ నిర్మాణంలో తీవ్ర జాప్యం

- పది నెలలుగా ఖరారు కాని టెండర్లు
- ఆర్థిక వనరుల సాకుగా చూపే యత్నం
- జాప్యంతో పెరిగిన అంచనాలు
- పీసీబీకి ఇచ్చిన హామిని నెరవేర్చని ఆర్‌ఎఫ్‌సీఎల్

కోల్‌సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రామ గుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ (ఆర్‌ఎఫ్ సీఎల్)లో జీరో లిక్విడ్ డిశ్చార్జి(జెడ్ఎల్‌డీ) నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. పది నెలలుగా టెండర్ల దశ దాటడం లేదు. 2024 ఫిబ్రవరి 16న రూ.160కోట్ల అంచనాలతో టెండర్ నోటిఫికేషన్ జారీ చేసినా పదినెలలుగా టెండర్లు ఖరారు చేయలేకపోతున్నారు. ఒకసారి టెండర్లను రద్దు చేసి రీ టెండర్ పిలిచారు. పరిశ్రమలో అంతర్గతంగా ఏం జరుగుతుందో ఏమో కానీ ఆర్థిక వనరులను సాకుగా చూపే ప్రయత్నం చేస్తున్నారు. ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో జెడ్ ఎల్‌డీ నిర్మాణానికి 2022లో రూ.160కోట్లతో అంచనాలు రూపొందించారు. టెండర్ల దశలో జాప్యంతో అంచనాలు పెరిగినట్టు తెలుస్తోంది. నిర్మాణం పూర్తయ్యే నాటికి రూ.210కోట్లకు పైగా చేరుకునే అవకాశం ఉంటుందని ఫెర్టి లైజర్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ జాప్యం




ఆర్‌ఎఫ్‌సీఎల్ ముఖ ద్వారం

వల్ల అంచనాలు పెరిగి సంస్థకు రూ.50కోట్ల మేర భారం పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఫిబ్రవరిలో పిలిచిన టెండర్లలో ప్రభుత్వరంగ సంస్థలైన పీడీఐఎల్(ప్రాజెక్టు అండ్ డెవలప్ మెంట్ ఇండియా లిమిటెడ్), ఈఐఎల్ వంటి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు జనరల్ ఇంజనీ రింగ్(జీఈ) వంటి సంస్థలు పాల్గొన్నట్టు తెలు స్తోంది. అయినా ఈ టెండర్లను ఖరారు చేయ లేకపోతున్నారు. టెండర్లు ఖరారు అయిన తరు వాత పనులు పూర్తికావాలంటే ఏడాది సమ యం పట్టే అవకాశం ఉంది. ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో జెడ్ఎల్‌డీ నిర్మించకుండా ఉత్పత్తి ప్రారం భించడంపై వివాదాలు చెలరేగాయి.

**● ఏడాదిలో పూర్తి చేయాల్సి ఉన్నా..**

2022 మే 29న కాలుష్య నియంత్రణ మండలి ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తిని కూడా నిలిపివేసేందుకు ఆదేశాలు ఇచ్చింది. బ్యాంకు గ్యారంటీని కూడా జప్తు చేసింది. అనంతరం ఆర్‌ఎఫ్‌సీఎల్‌కు షరతులతో ఉత్పత్తికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ప్రకారం ఏడాదిలో జెడ్ఎల్‌డీ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంటుంది. అంటే 2023 మే నాటికే జెడ్ఎల్‌డీ నిర్మాణం జరపాల్సి ఉంది. 2022లో పీసీబీ ఆదేశాలతో అంచనాలు తయారు చేసినా టెండర్ల జాప్యం తో పెండింగ్ పడుతూ వస్తుంది. అంచనాలు పెరిగినప్పుడల్లా బోర్డు అను మతులు తీసు కుంటూ టెండర్ల వ్యవహారాన్ని సాగదీస్తు న్నారనే ఆరోపణలున్నాయి. జెడ్ ఎల్‌డీ నిర్మించక పోవడం వల్ల అమ్మో నియా వ్యర్థ జలాలు జనావాసాల్లోని డ్రైన్‌ల లోకి, గోదావ రిలోకి వదలడం వల్ల కాలుష్యం వెదజ ల్లుతోంది. ఆర్‌ఎఫ్‌సీఎల్ జెడ్ఎల్‌డీ టెండర్లను త్వరగా ఖరారు చేసి నిర్మాణం ప్రారంభించక పోతే భవిష్యత్‌లో మరిన్ని ఇక్క ట్లు ఎదురయ్యే పరిస్థితులు ఏర్పడను న్నాయి.


డ్రైనేజీలో కలుస్తున్న ఆర్‌ఎఫ్‌సీఎల్ వ్యర్థాలు(ఫైల్)

## ముక్కోటి ఏకాదశికి ధర్మపురిలో ఏర్పాట్లు



ముస్తాబైన దర్మపురి ఆలయం, స్వామి వారు


వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో జనవరి 10న జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయం పక్షాన ప్రత్యేక క్యూలైన్లు, రాజ గోపురాలకు, అన్ని దేవాలయాలకు విద్యుత్ దీపాలు, పూల దండలతో అలంకరణ చేసి, టెంట్లు, మంచి నీటి సౌకర్యం కల్పించి భక్తుల కు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే 25 వేల లడ్డు, 5 క్వింటాళ్ల పులిహోర ప్రసాదాలు అదనంగా తయారు చేయిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ధర రూ 50 నిర్ణయించినట్లు ఈవో వివరించారు.

### రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

వేములవాట కల్చరల్: వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. సోమవారం ఉదయం భక్తులు పెద్ద సంఖ్యలో రాజన్న ఆలయానికి తరలివచ్చారు. అయా క్యూలైన్‌ల ద్వారా ఆలయం లోకి చేరుకున్న భక్తులు రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. అను బంధ ఆలయాల్లో కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు బద్దిపోచమ్మను దర్శించుకుని తరించారు.రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బం దులు తలెత్తకుండా ఆలయాధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## నేటి నుంచి ఎస్సారార్ కళాశాలలో జాతీయ సదస్సు

గణేశ్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ చాలెంజెస్ ఇన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జాతీయ సదస్సును నిర్వహిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ఈ సదస్సు ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఉమేష్ కుమార్, ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఆచార్య రాజశేఖర్ హాజరవుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సు వైస్ చైర్మన్, కామర్స్ విభాగాధిపతి టి.రాజయ్య మాట్లాడుతూ ఈ సదస్సుకు వివిధ రా ష్ట్రాల నుంచి 200 మంది నమోదు చేసుకున్నట్లు తెలిపారు.


సదస్సు బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ రామకృష్ణ

## సహకార సంఘం ఏర్పాటు చేయండి



ఎమ్మెల్యే సత్యంకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

మల్యాల, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ముత్యంపేట, కొండగట్టు, గుడిపేటతో కూడి న వ్యవసాయ సహకార సంఘాన్ని ముత్యంపేటలో ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల రైతులు సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కోరారు. ఈ మేరకు సింగిల్ విండో డైరెక్టర్ సంత ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన రైతులు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డైరెక్టర్ యాళ్ల అనంతరెడ్డి, రైతులు శ్రీధర్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చెద్రాక్ రెడ్డి, అంజయ్య, గంగారెడ్డి, చంద్రారెడ్డి, హరి, కిట్టు రెడ్డి, దేవేందర్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి ఉన్నారు

## కోరుట్ల మున్సిపల్ సాధారణ సమావేశం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లావణ్య

కోరుట్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మున్సిపల్ కార్యాలంలో సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 23 అంశాలకు సంబంధించి కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మొదట ఇటీవల మృతి చెందిన దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కమీషనర్ బట్టు తిరుపతి, డీఈఈ సురేశ్, మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్, జేఏఓ శివకుమార్, ఏఈ అరుణ్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**● వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కథలాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం కథలాపూర్‌లో ఎస్సారార్ ఫంక్షన్ హాల్‌లో 113 మందికి రు. 1.13 కోట్లు కళ్యాణ లక్ష్మీ, 58 మందికి రు. 23.47 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను అందించిన అనంతరం మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి రు. 7.5 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించిందని అయినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కోటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తోందన్నారు. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి, రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం సూరమ్మ కుడి, ఎడమ కాలువల్లో భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం అందించడా నికి గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు 3500 మందికి కొద్ది రోజుల్లోనే ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషహరిప్రసాద్, పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అజీం, ఏఎంసీ డైరెక్టర్లు, న్యావనంది శేఖర్, వర్ధినేని లింగారావు, సత్యనారాయణ, అంబటి రాధాకృష్ణ, ఆకుల సంతోష్, అల్లకొండ లింగంగౌడ్, ఎగ్యారపు శ్రీహరి, పిడుగు తిరుపతిరెడ్డి, భూపెల్లి రాజగంగారాం, రెవెన్యూ అధికారులు ఉన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

కథలాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 26 నుంచి రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా, భూమి లేని రైతు కూలీలకు చెల్లించే రు. 12 వేల పథకం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలుకు శ్రీకారం చుట్టడం పట్ల సోమవారం కథలాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. వేములవాడ-కోరుట్ల రహదారిపై బస్టాండ్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, హరిప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాధాకృష్ణ, పులి హరిప్రసాద్, నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ కన్వీనర్ సంతోష్, శంకర్, సత్యనారాయణ ఉన్నారు.

**భీమారం:** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీరటి మల్లేశం, పుప్పాల కొమురయ్య, నర్సయ్య, మిట్టపల్లి రాజరెడ్డి, ఎండీ సయ్యద్ పాల్గొన్నారు.



కథలాపూర్‌లో స్వీట్లు తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## విద్యార్థినులకు అభినందన

జగిత్యాలరూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి లో మోడల్ స్కూల్ లో10వ తరగతి చదువుచున్న ఆర్, ఆశ్రితవర్మ, ఆర్. మహతి ప్రతిభాపాటవ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు. ఉపాధ్యాయుల ఫోరమ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రతిభ పాటవ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఆర్. ఆశ్రిత వర్మ జిల్లా స్థాయిలో ద్వితీయస్థానం సాధించగా, ఆర్, మహతి రూరల్ మండలస్థాయిలో ద్వితీయస్థానం సాధించింది. వీరు ఈనెల 21 జరిగే రాష్ట్రస్థాయి ప్రతిభ పాటవ పరీక్షల పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థినులను ప్రిన్సిపల్ సరితాదేవి, వైస్‌ప్రిన్సిపల్ నగేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

కోరుట్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై రాంచంద్రం సూచించారు. సోమవారం పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. బాలలు వాహనాలు నడపవద్దని, జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని అదేవిధంగా హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని అన్నారు. వాహనాలకు రిజిస్ట్రేషన్, బీమా, డ్రైవింగ్ లైసెన్స్‌లు విధిగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సెలెన్ బారి, కరస్పాండెంట్ బారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## 'పాఠశాల నిర్మాణం పనులు పూర్తయ్యేలా చూడండి'

జగిత్యాల అగ్రికల్చర్, జనవరి 6( ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలికల) భవనం నిర్మాణం త్వరతిగతిన పూర్తయ్యేలా చూడాలని కోరుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ బాధ్యులతో పాటు, హిందూవాహిని సభ్యులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం ఉన్న శిథిల భవన తరగతి గదులను కూల్చి వేశారని, రెండేళ్లు పూర్తయిన పిల్లర్ల దశలోనే ఉన్నాయన్నారు. కేవలం ఐదు గదుల్లోనే పది తరగతుల నిర్వహణ సాగుతుందని, బాత్రూంలు లేక విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి భవనం నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని కోరారు. కమిటీ సభ్యులు రాలు లలిత, విద్యా కమిటీ మాజీ చైర్మెన్ ప్రతాప్, హిందూవాహిని బాధ్యులు సంతోష్‌కుమార్ ఉన్నారు

## 'భరోసా'కు కసరత్తు..

(5వ పేజీ తరువాయి)

చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశించింది. దీనికి అనుగుణంగా పైలెట్ గ్రామాల ఎంపిక ఇప్పటికే పూర్తి చేశారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లోగా ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

**● భూమిలేని రైతులకు సైతం..**

జిల్లాలోని తండాలు, గూడేలు, మారుమూల గ్రామాలు, పల్లెల్లో భూమి లేని వ్యవసాయ రైతు కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని యోచిస్తున్నారు. పెట్టుబడి సాయం అందని అర్హులైన రైతులు దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. భూమిలేని రైతు కుటుంబాలకు ఏడాదికి రూ. 12 వేలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జిల్లాలోని భూమిలేని నిరుపేద కుటుంబాలకు, వ్యవసాయంపై ఆధారపడిన రైతు కూలీలు భరోసాపై ఆశలు పెంచుకుంటున్నారు.

**సాగు భూమి లెక్కతో భరోసా పక్కా..**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి రైతు భరోసా కింద ఎకరాకు ఏటా రూ. 12 వేల పెట్టుబడి సాయంగా అందించేందుకు కసరత్తులు చేస్తోంది. సాగు భూమినే రైతు భరోసా పథకం అమలుకు ప్రాతిపదికగా తీసుకుంది. గత ప్రభుత్వం పట్టాపాసు బుక్కు ఉన్న ప్రతి భూమికి వానాకాలం, యాసంగిలో రూ. 5 వేల చొప్పన రూ. 10 వేలు రైతు బంధు కింద పెట్టుబడి సాయం అందించింది. ఈ ప్రక్రియలో సాగులో లేని భూములకు సైతం పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమయ్యాయి.

**● వ్యవసాయ భూముల్లో అక్రమ లేఔట్లు..**

జిల్లాలో సాగు లేని భూములు వందల ఎకరాల్లోనే ఉన్నాయి. ప్రధాన గ్రామాలు, మండల కేంద్రాలతో పాటు జాతీయ రహదారికి ఆనుకొన్ని ఉన్న, పట్టణ శివారుల్లో ఉన్న వ్యవసాయ భూముల్లో పలు ప్రాంతాల్లో ఇళ్లు నిర్మాణమయ్యాయి. మరికొన్ని ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను వ్యవసా యేతర భూములుగా (నాలా) మార్చకుండానే అక్రమ లేఔట్లను ఏర్పాటు చేశారు. ఇలాంటివి వ్యవసాయ భూములుగానే ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నాయి. దీంతో సదరు వ్యక్తులకు రైతు బంధు డబ్బులు ఖాతాల్లో జమ అవుతూ వచ్చాయి. ఈ సారి ప్రభుత్వం ఇలాంటి భూములకు రైతు భరోసా జమ చేసే పరిస్థితి లేనట్లు తెలుస్తోంది.

**మార్గదర్శకాలు రావాల్సి ఉంది**

**రాంచందర్, జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయ శాఖ అధికారి, జగిత్యాల**

యాసంగి సీజన్‌లో అమలు చేయనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమానికి సంబంధించిన ఎలాంటి మార్గదర్శకాలు ఇప్పటివరకు రాలేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే అందుకు అవసరమైన పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రస్తుతం ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పైలెట్ కార్యక్రమం కింద క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము

## విద్యార్థుల అల్పాహారం కోసం చేయూత

బీర్‌పూర్,జనవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంగూర్ గ్రామంలో జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంకాలం అందిచే అల్పాహారం కోసం సోమవారం తుంగూర్ గ్రామానికి చెందిన శ్రీ కృష్ణ ఫౌండేషన్ సభ్యులు 10 వేల రూపాయలను అందించారు. ప్రదానోపాధ్యాయులు బాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గంగాధర్**

జగిత్యాల అగ్రికల్చర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విధంగా బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, ప్రతి యేటా బీసీల సంక్షేమం, అభివృద్ధికి రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్షకోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కులగణన బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు, ప్రస్తుతం స్థానికసంస్థల్లో ఉన్న 23శాతం రిజర్వేషన్‌ను 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ వివిధ హోదాల బాధ్యులు రాగిల్ల సత్యనారాయణ, మ్యాన మహేష్, జుంబర్తి దివాకర్, దశరథరెడ్డి, నలువాల తిరుపతి, ఇట్నేని రమేష్, మహేష్, సుభాష్, రాజశేఖర్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీలు చేపట్టాలి

**అడిషనల్ డీఆర్‌డీవో మధన్‌మోహన్**

మెట్‌పల్లి రూరల్, జనవరి, 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి సామాజిక తనిఖీలు చేపట్టాలని అడిషనల్ డీఆర్‌డీవో మధన్‌మోహన్ సూచించారు. సోమవారం మెట్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందాలతో సమీక్ష సమేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పరిధిలో జరిగిన పనులు, కూలీల వివరాలు, చెల్లింపులు, నిధుల సద్వినియోగం వంటి తదితర అంశాలలో సేకరించాల్సిన వాటిని సోషల్ ఆడిట్ బృందాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోసల్ ఆడిట్ విజిలెన్స్ అసిస్టెంట్ అధికారి దేవేందర్‌రెడ్డి ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ సాయిలు, ఏపీవో తిరుపతిరావు, కార్యదర్శులు, బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీవో మధన్‌మోహన్

## 'బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నేరం'

మెట్‌పల్లి రూరల్, జనవరి, 6 (ఆంధ్రజ్యోతి) : జనసంచారం అధికంగా ఉన్న బహిరంగ ప్రదేశాల్లో పొగతాడం నేరమని మెడికల్ అధికారి డాక్టర్ అంజిత్‌రెడ్డి అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ధూమపానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి, ఎంఈవో చంద్రశేఖర్, నాయబ్ తహసీల్దార్ రాజుమహమ్మద్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ షమీనాసుల్తానా పాల్గొన్నారు.

## గుండెపోటుతో గల్ఫ్ కార్మికుడు మృతి

మెట్‌పల్లి రూరల్, జనవరి, 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన బందేలా మల్లేష్(37) అను గల్ఫ్ కార్మికుడు గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. మల్లేష్‌కు భార్య, కూతురు ఉన్నారు. మల్లేష్ ఏడేళ్లుగా దుబాయ్‌లో ఉంటున్నాడు. రెండు నెలల క్రితం ఇంటికి వచ్చాడు. వంట చేరుకు కోసం సోమవారం ఉదయం గ్రామ శివరులోకి వెళ్లాడు. మధ్యాహ్నం కట్టెలు ఏరుతుండగా గుండె పోటుతో మృతి చెందాడు.

## పెరిగిన కూలి రేట్ల జీవో అమలు చేయాలి

జగిత్యాల అర్బన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సివిల్ సప్లై హమాలీ కూలీ రేట్లు పెంచిన జీవోను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, మల్యాల, ధర్మపురి గోదాంల హమాలీలు కూలీ రేటు పెంచిన జీవో విడుదల చేయాలని, ఇతర సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని సమ్మె చేపట్టినట్లు తెలిపారు. హమాలీ కార్మిక సంఘం నాయకులు మల్లయ్య, ఇస్తారు, తిరుపతి, పాల్గొన్నారు.

## పెన్షనర్లకు ఆదాయ పన్ను రద్దు చేయాలి

జగిత్యాల అర్బన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) పెన్షనర్లకు ఆదాయపన్ను రద్దు చేయాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని పెన్షనర్స్ అసోషియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు గౌరవ భృతి ఇస్తే దానిపై కేంద్ర ప్రభుత్వం పన్ను వేయడం శోచనీయమన్నారు. పెన్షనర్లకు ఆదాయ పన్ను రద్దు చేయాలని కోరుతూ అనేక సార్లు కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు సమర్పించామన్నారు. పెన్షనర్స్ అసోషియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై కొట్టాడని యువకుడి ఆవేదన

కొడిమ్యాల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : తనను కొడిమ్యాల ఎస్సై సందీప్ లాఠీతో కొట్టాడని మండల కేంద్రానికి చెందిన రాచకొండ రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశాడు. సోమవారం సాయంత్రం రాజేందర్ కొడిమ్యాలలో కుటుంబ సభ్యులతో కూడి విలేకరులతో మాట్లాడుతూ శనివారం రాత్రి బస్టాండ్ సమీపంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ చేస్తున్నది గమనించకుండా వచ్చానన్న కోపంతో ఎస్సై, కానిస్టేబుల్ రాకేష్ తనను చితకబాదారని ఆరోపించాడు. ఈ విషయమై ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. కొడిమ్యాల ఎస్సై సందీప్‌ను వివరణ కోరగా శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా రాజేందర్ బైక్ ను ఆపిన ఆపకుండా వెళ్లాడని, అతనిని పట్టుకొని డ్రంకెన్‌డ్రైవ్ పరీక్ష చేసామన్నారు. మద్యం సేవించి ఉన్నట్లు వెల్లడైందన్నారు.

## నియామకం

మెట్‌పల్లిటౌన్, జనవరి6(ఆంధ్రజ్యోతి) : మెట్‌పల్లి పట్టణ సెంట్రింగ్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పొట్ట ప్రసాద్ బాబును ఏకగ్రీవంగా ఎనుకున్నారు. సోమవారం పట్టణంలో సెంట్రింగ్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పొట్ట ప్రసాద్‌బాబు, ఉపాధ్యక్షులుగా దోనకొండ లక్ష్మణ్, కోశాధికారిగా సయ్యద్ అబ్బాస్, రైటర్‌గా ప్రదీప్, కార్యవర్గ సభ్యులుగా బాలరాజు, సాయన్న, రవిలను, గౌరవ. అధ్యక్షులుగా లింగారెడ్డిలను ఎన్నుకున్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్**

జగిత్యాలరూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పననే ప్రధాన ధ్యేయమని, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మం డలం కండ్లపల్లి గ్రామంలో గల మోడల్ స్కూల్ రహదారికి రూ. 21 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి ఆర్టీవో కార్యాయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 20 కోట్లతో పొలాస వ్యవసాయక కళాశాలలో భవనం నిర్మించామని, జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా వచ్చిందని పేర్కొన్నారు పీఎం ఉషా కార్యక్రమంలో భాగంగా రూ. 5 కోట్ల నిధులతో మహిళడిగ్రీ కళాశాలను అభివృద్ధి చేశామని తెలిపారు. రూరల్ మండలం చల్‌గల్ లో రూ. 100 కోట్లు నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరైందన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో గాయత్రి, ఎంపీడీవో రమాదేవి, డీఈ మిలింద్, ఎంపీవో రవిబాబు, ప్రిన్సిపల్ సరితా దేవి, పంచాయతీ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

**అభివృద్ధే ధ్యేయంగా నిరంతర కృషి**

సారంగాపూర్ : జగిత్యాల నియోజక వర్గ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టరు సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని నాగునూర్ గ్రామంలో రూ 20 లక్షల నిధులతో నిర్మాణం చేపడుతున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దవాఖాన పనులకు శంకుస్థాపన చేశారు. సేవ ద్వారానే వైద్యులకు ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఎంపీ ధర్మపురి అర్వింద్‌తో కలిసి కేంద్ర మంత్రిని కలిసి జగిత్యాల నుంచి పొలాస వరకు ఫోర్‌లైన్ రహదారి నిర్మాణం కోసం కలిసి విన్నవించామన్నారు. అనంతరం పోచం పేట గ్రామంలో రూ, 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంబించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్‌వో జైపాల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రాధ, ఎంపీడీవో రాజేందర్, ఏఈ రాజమల్లయ్య, పాక్స్ చైర్మన్ నర్సింహంరెడ్డి, మల్లారెడ్డి, పాక్స వైస్ చైర్మన్ రాజు, పాల్గొన్నారు.



మోడల్‌స్కూల్ సీసీ రోడ్డు నిర్మాణపనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

## ప్రొసీడింగ్స్ అందజేత

కోరుట్ల రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : నిజామాబాద్ ఎంపీ అర్వింద్ కోటా కింద మండలంలోని నాగులపేటలో నాగులమ్మ గుడి వద్ద నిర్మించనున్న షెడ్‌కు మంజూరైను రు. 3.5 లక్షల ప్రొసీడింగ్ కాపీని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ ఆలయ చైర్మన్ సంగ భీమలింగంకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చా మండల అధ్య క్షుడు సల్ల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంకు నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, గుగ్గిళ్ళ తు కారం, భూమానందం, రాజరెడ్డి, చక్రపాణి ఉన్నారు.

## మృతదేహం గుర్తింపు

గొల్లపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : గొల్లపల్లి మండలం బీంరాజ్ పల్లె గ్రామంలో ఈ నెల 4న అదృశ్యమైన ఆకుల రాజ్ కుమార్ (18) అనే మతిస్థిమితం సరిగా లేని యువకుడు సోమవారం ఓ వ్యవసాయ బావిలో శవమై తేలాడు. ఎస్సై చిర్ర సతీష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు. రెండు రోజుల క్రితం మృతుడు ఇంట్లో నుంచి వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు. అప్పటినుంచి కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారు. అయినా అతడి ఆచూకీ లభించలేదు. రెండు రోజుల అనంతరం వ్యవసాయ బావిలో శవమై కనిపించారు. తల్లి భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కోన్నారు.

# రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలి

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

మల్యాల, జనవరి 6(ఆంధ్రజ్యోతి): రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.15వేల చొప్పున రైతు భరోసా ద్వారి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోతారం, నూకపల్లి సింగిల్‌విండో చైర్మన్లు అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూధన్‌రావు తదితరు లు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ద్వారా రూ. 10వేలు అందించిందని తాము అధికారంలోకి వస్తే 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం రూ.12వేలే ఇ స్తామ ని ప్రకటించడం రైతులను మోసగించడమేనని పేర్కొ న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు సీజన్లలో రైతు భరోసా ఇవ్వలేదని వాటిని కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.15వేల చొప్పున వెంటనే రైతులకు రైతుభరోసా అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎడిపల్లి అశోక్, జోగినిపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

**ధర్మపురి:** రైతుభరోసాపై సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని పేర్కొంటూ ధర్మపురిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసవ వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.15వేలు రైతుభరోసా కింద అందించాలని డిమాండ్ చేశారు. రాజేశ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొగిలి శేఖర్, పట్టణ అధ్యక్షుడు రాజేశ్, కౌన్సిలర్లు అశోక్, వేణుగోపాల్, శేఖర్ పాల్గొన్నారు.

**మల్లాపూర్ :** ప్రభుత్వం త్వరలో ఇవ్వనున్న రైతు భరోసాన్ని ఎకరానికి రూ. 15వేలు అందజేయాలని అన్నదాతలు కోరారు. సోమవారం మల్లాపూర్ తహసీల్దార్ వీర్‌సింగ్‌కు అన్నదాతలు వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో భూమరెడ్డి, మల్లారెడ్డి, గంగరాజం, సురేష్, రైతులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న చైర్మన్లు

## సంక్షిప్త సమాచారం

●కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూరు మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ఉన్న 100 సీట్లకుగాను ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బీమనాతి మహేశ్ తెలిపారు. ఈ నెల 6 నుంచి 28 దాకా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించుకోవాలని కోరారు. ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్లకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

●మల్లాపూర్: మొగిలి పేట గ్రామంలో అయ్యప్ప స్వామి శోభయాత్రను దీక్షపరులు ఘనంగా నిర్వహించారు. సోమవారం అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకర ణ కార్యక్రమాలు చేపట్టి పూజలు, అర్చనలు చేశారు. అనంతరం స్వామి వారి శోభయాత్రను నిర్వహించారు.

●మండల కేంద్రానికి చెందిన రామనర్సయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మిత్రులు కుటుంబానికి సోమవారం 58 వేల నగదు అందజేశారు.

**రాయికల్:** రాయికల్ పట్టణంలోని 1వ వార్డులో నివసిస్తున్న కాలనీవాసులు దారిని పునరుద్ధరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.

**మల్లాపూర్ :** మల్లాపూర్ శివారున గల సోమేశ్వర కొండ కింద భక్తులకు ప్రతి సోమవారం అందజేసే అన్నదాన కర్యాక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆలయా భివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. సోమవారం అన్నదాన కార్యక్రమానికి విరాళం అంద జేసిన బండారి రమేష్ దంపతులను సన్మానించారు.

**కొడిమ్యాల:** మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎస్. సందీప్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం 36జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాలతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**జగిత్యాల క్రైం :** జిల్లా కేంద్రంలోని రైతు బజార్‌లో జగిత్యాల మండల ఎంపీవోగా పనిచేస్తున్న రవిబాబు సెల్ ఫోన్‌ను గుర్తు తెలియని దొంగ చోరీకి పాల్పడ్డాడు. బాదితుడి ఫిర్యాదు మేరకు టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**మల్యాల:** తమకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్మికులు సోమవారం ఎంపీడీవో స్వాతికి వినతిపత్రం అందజేశారు. అలాగే ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని విన్నవించారు.